RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 08 శుక్రవారం 26-04-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తరపున హీరో నిఖిల్ ప్రచారం

అమరావతి,ఏప్రిల్25 : ఏపీలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయనే అంశంపై సమాచారం సీఈఓ కార్యాలయం సేకరిస్తున్నట్టు చెబుతున్నారు. ఇక బాపట్ల జిల్లా చీరాలలో నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసినా హాట్ టాపిక్ అయింది. ఎందుకంటే టిడిపి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య కుటుంబ సభ్యులు, వేలాది మంది అభిమానులు, కార్యకర్తలతో కలిసి వెళ్ళి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జాండ్రపేట నుంచి చీరాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఇక ఈ ర్యాలీలో సీన్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నిఖిల్ తో కార్యకర్తలు యూత్ సెల్ఫీ దిగేందుకు పోటీ పడ్డారు. ఇక ఈ క్రమంలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి కొండయ్య ను గెలిపించాలని నిఖిల్ చీరాల ప్రజలకు పిలుపునిచ్చారు.భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు అభిమానులతో రోడ్లన్నీ కిక్కిరిసి పసుపు మయంగా మారాయి. ఈ సందర్భంగా టీడీపీ అభ్యర్థి కొండయ్య మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపింవాలని కోరారు తనను గెలిపిస్తే రాష్ట్రం మొత్తం చీరాల వైపు చూసేవిధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కొండయ్య మాట ఇచ్చారు. ఇక నిఖిల్ సోదరిని మాలకొండయ్య యాదవ్ పెద్ద కుమారుడు అమర్‌నాథ్‌కు ఇచ్చి వివాహం చేయడంతో అప్పటి నుంచి వీరిద్దరి మధ్య బంధుత్వం ఉంది.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# పులివెందులలో నామినేషన్ వేసిన జగన్





### జై జగన్ నినాదాలతో మార్మోగిన పులివెందుల
### పసుపుమూకలతో చేతులు కలిపిన చెల్లెమ్మలు
### కుట్రలు చేసిన వారితో చేతులు కలిపిన వారు వారసులా?
### అవినాశ్ రెడ్డి ఎలాంటి తప్పూ చేయలేదని వ్యాఖ్య
### చెల్లెళ్లపై ఘాటుగా విమర్శలు చేసిన సిఎం జగన్





కడప,ఏప్రిల్25 : ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఉదయం పులివెందులలోని మినీ సెక్రటేరియట్‌లోని ఆర్వో ఆఫీస్‌లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. సీఎంతో కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఉన్నారు. అంతకుముందు ఆయన స్థానిక సీఎస్ఐ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో సీఎం జగన్ పాల్గొన్నారు. చంద్రబాబు కుట్రలను ఎండగట్టిన జగన్.. పులివెందుల తన ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతలపై విమర్శలు సంధించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం జగన్ పర్యటన సందర్భంగా పులివెందుల జై జగన్ నినాదాలతో మార్మోగిపోయింది. స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ మాట్లాడుతూ.. పులివెందుల నా ప్రాణం అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. అదే సమయంలో చంద్రబాబు అండ్ కో కుట్రలను జగన్ ఎండగట్టారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్న కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఆమెకు మద్దతుగా నిలిచిన వివేకా కూతురు సునీతపై జగన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన చిన్నాన్న వివేకాను చంపిన వాళ్ళెవరో ప్రజలకు తెలుసని, అవినాష్ రెడ్డి జీవితాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. దివంగత వైఎస్సార్‌పై కుట్రలు చేసిన వారితో తన చెల్లెమ్మలు చేతులు కలపడం దుర్మార్గమని, ప్రజలు ఈ చెడిపోయిన రాజకీయాల్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. కష్టకాలంలోనూ పులివెందుల తనకు అండగా నిలిచిందని, నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ కలను త్వరలోనే సాకారం చేస్తానని చెప్పారు. వైఎస్ వివేక హత్య కేసులో తనపై తన పార్టీ అభ్యర్థి అవినాష్‌పై వస్తున్న ఆరోపణలపై స్పందించారు. ఈ కేసులో అవినాష్ ఎలాంటి తప్పు చేయలేదని నమ్మాను కాబట్టే ఆయనకు టికెట్ ఇచ్చానని స్పష్టం చేశారు. ఈ కేసులో అవినాష్ ప్రమేయం ఉందన్న సునీత, షర్మిల కామెంట్స్‌కు పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. పసుపు మూకలతో చెల్లెమ్మలు చేతులు కలపారని ఆరోపించారు. తనను నేరుగా ఎదుర్కోలేక అంతా కలిసి ఒక్కసారి దాడి చేస్తున్నారని వాపోయారు. అందుకే వివేక హత్య కేసును తెరపైకి తీసుకొచ్చి అవినాష్‌ను టా÷-గ్గ÷ట్ చేశారని అన్నారు. అవినాష్‌ను నాశనం చేయాలని రాజకీయాల నుంచి ఎలిమినేట్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ అవాక్కులు పేలుతున్నారని విమర్శించారు జగన్. అలాంటి సంస్కృతి తమకు లేదన్నారు జగన్. మంచి చేయడం మంచికి అండగా నిలబడటమే తెలుసున్నారు. నాలుగు దశాబ్దాలుగా టీడీపీ అక్రమాలను ఎదుర్కొంటి ఈ పులివెందుల బిడ్డలే అన్నారు. పులివెందుల అంటే అభివృద్ధికి, నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిని అభివృద్ధిని మరో రెండు అడుగులు ముందుకే తీసుకెళ్లామన్నారు. అలాంటి పులివెందులలో వైఎస్, జగన్ ముద్రలేకుండా చేయాలని కొందరు కుట్ర పన్నారన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి యత్నిస్తున్నారని అన్నారు.

## చంద్రబాబు సీఎం అవుతారు

### ఏపీ నుంచి మా కూటమికి 25 ఎంపీలు ఖాయం!
### కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ఆశాభావం

అమరావతి,ఏప్రిల్25: చంద్రబాబు మళ్లీ ఆంధ్రప్రదేశ్ సీఎం అవుతారు.. ఏపీ నుంచి 25 ఎంపీలు మా కూటమికి వస్తారు అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు కేంద్రమంత్రి పీయూష్ గోయల్.. ఏపీకి వచ్చిన ఆయన.. ఈ రోజు టీడీపీ అధినేత చంద్రబాబుతో సమావేశం అయ్యారు.. ఆంధ్రప్రదేశ్‌లో తాజా రాజకీయ పరిస్థితులపై ప్రముఖంగా చర్చించారు.. సీఎం వైఎస్ జగన్‌పై రాయి దాడి ఘటన సహా ఇతర అంశాలపై కూడా సుదీర్ఘ చర్చ సాగింది.. కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ప్రస్తావన వచ్చిందట.. ఇక, పెన్షన్ల పంపిణీలో వైసీపీ రాజకీయం చేస్తోందని పీయూష్ గోయల్ కి వివరించారు చంద్రబాబు నాయుడు.. మరోవైపు వచ్చే (మే నెల) నెలలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలపై కూడా చర్చించారట.. అనంతరం మీడియాతో మాట్లాడిన పీయూష్ గోయల్.. తెలుగు నేలకు నేను రావడం గర్వంగా భావిస్తున్నాను.. గత ఐదేళ్ళుగా ఏపీ చాలా వెనుకబడింది.. రైతులను ఏపీలో పూర్తిగా పట్టించుకోవడం మానేశారని ఆరోపించారు.ఇక, ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియాలకు కేంద్రంగా ఏపీ మారిందని విమర్శించారు పీయూష్ గోయల్.. కేంద్రం ఇచ్చిన గృహాలు అన్నీ ప్రజలకు అందలేదు.. పోలవరం ప్రాజెక్టు 15వేల కోట్లు ఇచ్చింది కేంద్రం అని గుర్తుచేశారు. విశాఖ రైల్వే జోన్ ఇచ్చినా కూడా భూమిని రాష్ట్రం మాకు ఇవ్వలేదన్నారు. మరోవైపు.. భారతదేశం జీడీపీలో 5వ స్థానానికి చేరుకున్నాం.. 2014, 2019 లలో చేసిన ఏ హామీలను ప్రధాని నరేంద్ర మోడీ మర్చిపోలేదు.. రామమందిర నిర్మాణం భారతీయులందరికీ గర్వకారణంగా చెప్పుకొచ్చారు. ఇక, 2047 నాటికి వంద సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని మనం పండుగలా చేసుకోవాలని కోరారు. ప్రతీ ఇంటికీ నీటి సదుపాయం ఉండేలా కేంద్రం పని చేసింది.. ప్రతీ భారతీయుడి భవితవ్యం కోసం కేంద్రం పని చేస్తోంది.. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రం అత్యున్నత విధానాలు తీసుకొచ్చిందన్నారు. చంద్రబాబు సీఎం అవుతారు.. ఏపీ నుంచీ 25 ఎంపీలు మా కూటమికి వస్తారన్న ఆయన.. స్పెషల్ కేటగరీ స్టేటస్ కంటే ఎక్కువ లబ్ధి ఏపీకి జరిగిందన్నారు.. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ ల విషయంలో ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, బీసీ రిజర్వేషన్లు మాత్రమే రిజర్వేషన్లు మాత్రమే. రాజ్యాంగంలో మార్పులు చేయాలంటే మాకు ఇప్పుడే అవకాశం ఉంది.. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటోంది గాంధీ కుటుంబం కోసం అంటూ ఆరోపించారు కేంద్రమంత్రి పీయూష్ గోయల్.

## పెదకూరపాడులో వైఎస్సార్సీపీని గెలిపించాలి

### సీఎం జగన్ కు బహుమతిగా ఇవ్వాలి
### ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్

అమరావతి,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీని గెలిపించి.. సీఎం జగన్ కు బహుమతిగా ఇవ్వాలని నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. అచ్చంపేట మండలం కస్తలలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు , అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. వారికి ఘనస్వాగతం పలికిన ప్రజలు.. హారతులు పట్టారు. ప్రచారంలో ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. సీఎం జగన్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. బీసీలకు పెద్దపీట వేస్తున్న సీఎం జగన్.. 13 ఎంపీ స్థానాలను బీసీలకు కేటాయించారన్నారు. జగనన్న ఆశీస్సులతో తాను పల్నాడు జిల్లాకు వచ్చానన్నారు. తనపై నమ్మకముంచి గెలిపిస్తే.. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే శంకరరావు గారితో కలిసి మరింత అభివృద్ధి చేస్తానన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశానని.. తాను ప్రజా సంక్షేమం కోసం జగనన్న సైనికుడిలా వచ్చానన్నారు. నర్సరావుపేట పార్లమెంట్ స్థానంలో తొలిసారి బీసీ వ్యక్తికి ఎంపీ సీటు ఇచ్చి సీఎం జగన్ కొత్త చరిత్ర సృష్టించారన్నారు. అలాగే.. అచ్చంపేట మండలం వేల్పూరులో వైఎస్సార్సీపీలో భారీ చేరికలు జరుగుతున్నాయి. అచ్చంపేట మండలం వేల్పూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు , అనిల్ కుమార్ యాదవ్ సమక్షంలో సుమారు 30 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, అనిల్ కుమార్ యాదవ్ స్వయంగా కండువాలు కప్పి వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో జరిగిన అభివృద్ధికి, ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి తేడా చూడాలని కోరారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అందరికీ అభివృద్ధితో పాటు సంక్షేమం అందించానన్నారు. అంతేకాకుండా.. మళ్లీ ప్రజలంతా అండగా నిలబడి ఆశీర్వదిస్తే.. మరింత మంచి జరుగుతుందని హామీ ఇస్తున్నామన్నారు. ఎమ్మెల్యే శ్రీ నంబూరు శంకరరావు గారు మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్ నెస్ సెంటర్ నిర్మించామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అవినీతి లేకుండా అందించామన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా క్రమం తప్పకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ గారిదేనన్నారు. బెల్లంకొండ %-% అమరావతి రోడ్డు, పెదమద్దూరు బ్రిడ్జితో పాటు ఆస్పత్రులు బాగు చేశామన్నారు. నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తి చేశామన్నారు. 2014లో పొత్తులు, బూటకపు హామీలతో ప్రజలను మోసంచేసిన చంద్రబాబు.. మళ్లీ అదే కుట్రమార్గంలో వస్తున్నారన్నారు. అలాంటి వారికి ఓటు వేస్తే.. పెత్తందార్ల పాలనతో పేదలు ఇబ్బందులు పడతారన్నారు. పేదల పక్షాన నిలబడి మేలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం చూసి మరోసారి తనను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ గారిని గెలిపించాలని కోరారు.



## ప్రజల ఆస్తులు కొట్టేసే పన్నాగంలో జగన్

### టిడిపి ప్రతినిధి పట్టాభిరామ్ ఆరోపణలు

అమరావతి,ఏప్రిల్25 : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై తెలుగుదేశం సీనియర్ నేత పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం అమరాతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల ఆస్తులు కొట్టేయడానికి జగన్ పన్నాగం పన్నారని, ఆయన పాదయాత్ర పేరుతో 'నాడు మార్నింగ్ , ఈవినింగ్ వాక్ చేశారని, ఆ సమయంలో ఎక్కడెక్కడ ఆస్తులు , స్థలాలు ఉన్నాయో వాటిపైనే జగన్ చూపు ఉండేదని ఆరోపించారు. ఎక్కడెక్కడ ఏయే భూములు దోచుకోవాలో అప్పుడే లిస్ట్ తయారు చేసుకున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే ఆ స్థలాల దోపిడీపై జగన్ దృష్టి పెట్టారని, అసైన్డ్ భూములను లాక్కునేందుకు పేదలపై లాఠీఛార్జి చేయించారని, ప్రభుత్వ భూములు వేల ఎకరాలను తన అనుయాయుల పేరుతో దోచేశారని పట్టాభిరామ్ ఆరోపించారు. పరిశ్రమలు ఏర్పాటు పేరుతో అప్పనంగా అప్పగించేశారని, ఏ ప్రాంతంలో కూడా ఒక్క పరిశ్రమ లేదని, ఉద్యోగం, ఉపాధి లేదని విమర్శించారు. ఒక ప్రణాళిక బద్ధంగా ఈ భూదోపిడీ జరిగిందనేది వాస్తవమని.. ప్రభుత్వ ఆస్తులు కూడా తనఖా పెట్టిన ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. ఏపీ సచివాలయం కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగన్మోహన్ రెడ్డని, ఇక ప్రైవేటు ఆస్తులు మాత్రమే ఉండటంతో జగనన్న భూ రక్షణ కాదు...భూభక్షణ చేశారని పట్టాభిరామ్ విమర్శించారు. ప్రజల ఆస్తులకు జగన్ బొమ్మలతో సర్వే రాళ్లు వేశారని, అలాగే ఆస్తి పట్టాలపై జగన్ బొమ్మతో పత్రాలు ఇచ్చారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ఇప్పుడు ప్రైవేటు ఆస్తుల దోపిడీని మొదలు పెట్టారన్నారు. రీ సర్వే పేరుతో ఆస్తులు దోచుకున్న దుర్మార్గపు చరిత్ర జగన్‌దని, సైకో జగన్ రెడ్డి భూదాహానికి సుబ్బారావు కుటుంబం బలి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏపీలో ముగిసిన నామినేష్లన్ల ప్రక్రియ

### రాష్ట్ర వ్యాప్తంగా 731 నామినేషన్లు దాఖలు

అమరావతి,ఏప్రిల్25, రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగిసింది. గురువారం మధ్యాహ్నం 3 గంటలతో లోక్ సభ, అసెంబ్లీ నియోజకవర్గాలకు నామినేషన్ గడువు ముగిసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. చిన్న చిన్న ఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలోని 25 లోక్ సభ స్థానాలకు గాను 731 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలకు గాను 4,210 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లకు ఉపసంహరణకు అవకాశం ఉంది. కాగా, రేపటి నుంచి మూడు రోజుల పాటు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగనుంది. అయితే మే 13న ఒకే విడతలో రాష్ట్రవ్యాప్తంగా లోక్ సభ, అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అయితే జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు ఈసీ అధికారికంగా వెల్లడించనుంది.

## రాజధాని లేకపోవడమే రాష్ట్రానికి దుస్థితి-షర్మిల

విజయవాడ,విజయవాడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సభలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొన్నారు. వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేదు. రాజధాని లేని రాష్ట్రం ఎక్కడా లేదు. మన రాష్ట్రానికే ఈ దుస్థితి. మనకు చేతిలో చిప్ప తప్పా ఏమి లేదు. సింగపూర్ అన్నాడు చంద్రబాబు. 3డి గ్రాఫిక్స్ చూపించారు. 30 వేల ఎకరాలు తీసుకున్నారు. 2015 లో మోడీ వచ్చి భూమి పూజ చేశాడు. యమునా నది నుంచి మట్టి తెచ్చాడు. మనకు మిగిలింది చివరికి మట్టి, డిల్లీ తలదన్నే రాజధాని ఉండాలని మోడీ చెప్పాడు. బాబు సింగపూర్ లాంటి రాజధాని అన్నాడని అన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధాని అన్నాడు. అమరావతి కాస్త చివరికి భ్రమరావతి చేశాడు. - హైదరాబాద్ నేనే కట్టా అన్నాడు. హైదరాబాద్ మించిన రాజధాని అని మళ్ళీ చెప్పాడు. బాబు హయాంలో తాత్కాలిక భవనాలు తప్పా మిగిలింది ఏమి లేదు. దేశ విదేశాలు తిరిగాడు తప్పా... పెట్టుబడులు రాలే. ఉద్యోగాలు లేవు..పరిశ్రమలు లేవు. ఇక జగన్ మోహన్ రెడ్డి గెలిస్తే వాసింగ్ టన్ టఇ అన్నాడు. తర్వాత ఒక్కటి కాదు మూడు అన్నాడు. మూడు కాదు కదా ఒక్క రాజధానికి దిక్కులేదని అన్నారు. 10 ఏళ్ల క్రితం ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉంది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. రాజధాని కి సహాయం చేస్తామని బీజేపీ మోసం చేస్తే... మళ్ళీ వాళ్ల కొంగు పట్టుకొని తిరుగుతున్నారు. ఎందుకు నిధులు ఇవ్వలేదు అని అడిగిన వాళ్ళు లేరు. మోడీ కోసం చేస్తే నిలదీసే దమ్ము లేదు. ఈ సారి బాబు కి ఓటు వేసినా,జగన్ కి వేసినా డ్రైనేజీ లో వేసినట్లే. మనకు రాజధాని కావాలి అంటే...కాంగ్రెస్ రావాలి. పోలవరం కట్టాలి అంటే రాజధాని రావాలని అన్నారు. మనకు ఈ పొత్తులు, తొత్తులు వద్దు. కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్ర అభివృద్ధి వుంటుందని అన్నారు.



## వైసీపీని తొక్కేద్దాం.. కూటమిని తెచ్చేద్దాం

### ఏపీలో వైసీపీ పాలనలో రాష్ట్రంలో రౌడీయిజం పెరిగింది
### జనసేన అధినేత పవన్ కళ్యాణ్

అన్నమయ్య జిల్లా,ఏప్రిల్25: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. వైసీపీని పాతాళంలోకి తొక్కి.. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఏపీలో వైసీపీ పాలనలో రాష్ట్రంలో రౌడీయిజం పెరిగిపోయిందని



జనసేనాని ఆరోపించారు. అన్నమయ్య జిల్లాలో కూటమి అభ్యర్థి, మాజీ సీఎం నల్లా కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఉమ్మడి సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యం అవుతుందని.. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. అన్నమయ్య జిల్లాలో 39 మంది చావుకు వైసీపీనే కారణం అని ఆరోపించారు. అన్నమయ్య డ్యామ్ నుంచి ఇసుకను అక్రమంగా తరలించడం ద్వారా డ్యామ్ ప్రమాదంలో పడిందని.. దాని కారణంగా 39 మంది చనిపోయారని పవన్ కళ్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డిలను ఘోరంగా ఓడించాలని పవన్ కళ్యాణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీని పాతళంలోకి తొక్కి.. కూటమిని గెలిపించాలని కోరారు. కూటమి అధికారంలోకి వస్తే రాజంపేట ప్రాంతాన్ని టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే కూటమి ఏర్పడిందని మరోసారి పవన్ కళ్యాణ్ వెల్లిడంచారు. వైసీపీని చూసి ప్రజలు భయపడకుండా బయటకు వచ్చి ఓటు వేయాలని కోరారు. దీంతో వైసీపీ ప్రభుత్వం తుడిచిపెట్టుకుపోవాలని కోరారు.

# చక్రం తిప్పిన చంద్రబాబు

విజయవాడ, ఏప్రిల్ 25 ఏపీలో ఎన్నికల వేళ ఆసక్తికర పరిణామాలు జరుగుతున్నాయి. ఎన్డిఏ కూటమిలో అభ్యర్థుల ఎంపిక చిత్ర విచిత్రంగా జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుండడం విశేషం. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి మధ్య పొత్తు కుదిరినప్పుడు.. బిజెపికి కేటాయించిన స్థానాల్లో.. ఆ పార్టీకి చెందిన సీనియర్లే పోటీ చేసేవారు. ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ మూలాలు ఉన్నవారు అభ్యర్థులుగా బరిలో దిగేవారు. కానీ ఈసారి ఆ పరిస్థితి లేదు. పక్క పార్టీల నుంచి చేరిన వారికి ప్రాధాన్యం ఇచ్చారు. ఎటువంటి బిజెపి నేపథ్యం లేని వారు సైతం టిక్కెట్లు దక్కించుకున్నారు. చివరి నిమిషం వరకు అనపర్తి, దెందులూరు విషయంలో పెను తుఫాన్ నడిచింది. అనపర్తి బిజెపికి కేటాయించడం, ఆ సీటును టిడిపి ఇన్చార్జ్ ఆశిస్తుండడం.. అదే సమయంలో అనపర్తి బదులు దెందులూరు చర్చకు రావడం.. అక్కడ టిడిపి ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ ఉండడంతో జఠిలంగా మారుతుందని అంతా భావించారు. కానీ ఇక్కడ వివాదం టీ కప్పులో తుఫానుగా మిగిలింది. అయితే ఇదంతా చంద్రబాబు వాడిన సేఫ్ గేమ్ గా ప్రచారం జరుగుతోంది.దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. లోక్సభ తో పాటు ఏపీ అసెంబ్లీకి సైతం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మొత్తం ఏడు విడతల్లో ఎన్నికలు జరుగుతుండగా.. ఏపీలో మాత్రం నాలుగో విడత పోలింగ్ మే 13న జరగనుంది. అయితే ఎన్డీఏ మధ్య సీట్ల సర్దుబాటు ప్రక్రియలో భాగంగానే నాలుగో విడత పోలింగ్ నకు చంద్రబాబు పావులు కదిపినట్లు వార్తలు వచ్చాయి. ఎన్డీఏలో ప్రధాన పార్టీగా తెలుగుదేశం పార్టీ ఉంది. సహజంగానే సీట్ల కేటాయింపులో ఆ పార్టీపై ఒత్తిడి ఉంటుంది. ముఖ్యంగా బీజేపీకి పది అసెంబ్లీ సీట్లు ఇవ్వాలన్న విషయంలో టిడిపిలో తీవ్ర తర్జనభర్జన జరిగింది. బిజెపికి కేటాయించిన సీట్లు టిడిపికి పట్టు ఉన్నవే. పైగా అక్కడ సీనియర్లు ఉన్నారు. ఈ తరుణంలో చంద్రబాబు పురందేశ్వరితో కీలక చర్చలు జరిపారు. అనపర్తిని బిజెపికి విడిచి పెట్టాలని పురందేశ్వరి కోరారు. అయితే ఆ సీటు సోము వీర్రాజు కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ ఆయనకు బదులు గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన శివరామకృష్ణంరాజుకు టికెట్ ఇచ్చారు. అయితే అప్పటికే టిడిపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేరును అధిష్టానం ప్రకటించి ఉంది. దీంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. గత ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిన వ్యక్తికి ఎలా



టిక్కెట్ ఇస్తారని నల్లమిల్లి ప్రశ్నించేసరికి అది ప్రజల్లోకి బలంగా వెళ్ళింది.బిజెపితో పాటు టిడిపి పై ముప్పేట ఒత్తిడి పెరిగింది. గెలిచిన సీటు కావడంతో ఆ రెండు పార్టీలు ఆలోచనలో పడ్డాయి. అనపర్తి బదులు దెందులూరు ఇస్తే తీసుకుంటామని బిజెపి ముందుకు వచ్చింది. దెందులూరు లో బిజెపికి సీనియర్ నేత గారపాటి చౌదరి ఉన్నారు. అయితే అక్కడ కూడా చింతమనేని ప్రభాకర్ రూపంలో బలమైన అభ్యర్థి టిడిపికి ఉన్నారు. పైగా ఈ రెండు సీట్లు బిజెపికి కేటాయిస్తే.. వైసిపి గెలిచే ఛాన్స్ ఉందని అంతర్గత సర్వేల్లో తేలింది. అదే జరిగితే ఓడిపోయిన సీట్లను చంద్రబాబు తమకు అంటగట్టారన్న అపవాదు పడుతుంది. అందుకే అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బిజెపిలోకి పంపించి ఆ పార్టీ అభ్యర్థిని చేశారు. చింతమనేని ప్రభాకర్ కు లైన్ క్లియర్ చేశారు. మొత్తానికైతే చంద్రబాబు ఆడిన సేఫ్ గేమ్ లో బిజెపి పావుగా మారిందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.టీడీపీ నేతలే...కూటమి అభ్యర్థులుఏపీలో విచిత్ర రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయి. ఎవరు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి. సాధారణంగా అధికారపక్షం నుంచి విపక్షంలోకి.. విపక్షం నుంచి అధికారపక్షంలోకి వలసలు సాగుతుంటాయి. కానీ ఏపీలో విచిత్రంగా నేతల చేరికలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి కట్టిన సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ 31 అసెంబ్లీ, 8 పార్లమెంటు స్థానాలను వదులుకుంది. ఈ లెక్కన తాను వదులుకున్న స్థానాల్లో బిజెపి, జనసేన నేతలు పోటీ చేయాలి. కానీ ఆ రెండు పార్టీలకు సరైన అభ్యర్థులు లేరు. దీంతో రాత్రికి రాత్రే టిడిపి నేతలు ఆ రెండు పార్టీల్లో చేరుతున్నారు. ఆ పార్టీ అభ్యర్థిగా మారుతున్నారు. తాజాగా అనపర్తి టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బిజెపిలో చేరి ఆ పార్టీ అభ్యర్థి కావడం విశేషం.అయితే టిడిపి నేతలకు కండువా కప్పి తన పార్టీ అభ్యర్థిగా తొలుతా ప్రకటించిన వారు మాత్రం పవన్ కళ్యాణే.భీమవరం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేత పులపర్తి ఆంజనేయులకు జనసేనలోకి రప్పించారు.జనసేన అభ్యర్థిగా ప్రకటించారు. అది మొదలు చాలామంది టీడీపీ నాయకులకు జనసేనలోకి రప్పించి టికెట్లు కట్టబెట్టారు. ఈ సంస్కృతి బిజెపిలో సైతం కనిపిస్తుండడం విశేషం. దీని వెనుక చంద్రబాబు చతురత ఉంది. పొత్తులో భాగంగా సీట్లు కోల్పోవడంతో టీడీపీలో ఒక రకమైన అసంతృప్తి కనిపిస్తోంది. దానిని అధిగమించేందుకు చంద్రబాబు ఇలా ప్లాన్ చేసినట్లు ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు.మొన్న ఆ మధ్యన అవనిగడ్డకు చెందిన టిడిపి సీనియర్ నేత మండలి బుద్ధ ప్రసాద్ జనసేనలో చేరారు. పొత్తులో భాగంగా అవనిగడ్డ సీటును జనసేనకు కేటాయించారు. కానీ అక్కడ జనసేన నుంచి పోటీ చేసేందుకు సరైన అభ్యర్థి లేకుండా పోయారు. ఐవిఆర్ఎస్ సర్వేలో సైతం జనసేన నేతలకు సానుకూలత రాలేదు. దీంతో పవన్ పునరాలోచనలో పడ్డారు. మండలి బుద్ధ ప్రసాద్ ను జనసేనలోకి రప్పించి టికెట్ కేటాయించారు. పాలకొండలో కూడా సేమ్ సీన్. టిడిపి ఇన్చార్జిగా ఉన్న నిమ్మక జయకృష్ణను జనసేనలోకి రప్పించి టికెట్ కేటాయించారు. ఇప్పుడు బిజెపి ఆ పరిస్థితికి వచ్చింది. పొత్తులో భాగంగా ఆ పార్టీకి అనపర్తి సీటు కేటాయించారు. అక్కడ బిజెపి అభ్యర్థిని సైతం ప్రకటించింది.కానీ ఆ నియోజకవర్గంలో టిడిపి బలంగా ఉంది. మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్టీ తీరుపై ఆగ్రహం చెందారు. అదే సమయంలో బిజెపి ప్రకటించిన అభ్యర్థిపై అనుమానాలు ఉన్నాయి. అక్కడ ఆయన వైసీపీ అభ్యర్థి పై నెగ్గుకు రాలేరని ప్రచారం బలంగా జరిగింది. దీంతో అక్కడ బిజెపి ఒక ఆలోచనకు వచ్చింది.నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బిజెపిలోకి రప్పించి టికెట్ కేటాయించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దీంతో ఆయన విజయవాడబిజెపి కార్యాలయానికి వెళ్లి కండువా మార్చుకున్నారు. అనపర్తి బిజెపి అభ్యర్థిగా మారిపోయారు. పేరుకే పొత్తు కానీ, పేరుకే సీట్ల కేటాయింపు కానీ.. బిజెపి, జనసేనకు కేటాయించిన సీట్లలో టిడిపి నేతలే పోటీ చేస్తుండడం గమనార్హం.

## హోటల్‌లో అగ్ని ప్రమాదం.. ఆరుగురి సజీవ దహనం

పాట్నా: బిహార్ రాజధాని పాట్నాలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. పాట్నా జంక్షన్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఓ హోటల్‌లో గురువారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. పలువురు గాయపడగా.. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉందిసమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. పాట్నాలోని రైల్వే జంక్షన్ వద్ద హోటల్‌లో మంటలు చెలరేగినట్లు ఉదయం 11 గంటలకు తమకు సమాచారం అందినట్లు



అగ్నిమాపక శాఖ డీఐజీ మృత్యుంజయ్ కుమార్ తెలిపారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. హోటల్ నుంచి సుమారుగా 30 మందిని కాపాడినట్లు తెలిపారు. సిలిండర్ పేలడంతో ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపిన చింతమనేని

దెందులూరు,నిన్న శ్రీకాకుళంలో పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బి-ఫామ్ అందుకున్న దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, గురువారం ఉదయం ఆధ్యాత్మిక భావనతో పలు ఆలయాలను దర్శించారు. పెదవేగి మండలంలోని రాట్నాలకుంట ఆలయంలో శ్రీ రాట్నాలమ్మ అమ్మవారిని, ద్వారకా తిరుమల దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని, హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారితో పాటు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న చింతమనేని ప్రభాకర్ - బి ఫామ్ నీ ఆలయంలో అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చింతమనేనికి విజయాన్ని ఆశీర్వదిస్తూ వేద ఆశీర్వచనం అందించారు. మరికాసేపట్లో టిడిపి తరపున అభ్యర్థిగా తన బి - ఫామ్ నీ దెందులూరు ఎమ్మార్వో కార్యాలయంలో ఎన్నికల అధికారికి అందచేయించి - నియోజకవర్గంలో జరిగే విస్తృత స్థాయి ఎన్నికల ప్రచారంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొననున్నారు

## ఎమ్మెల్యే సంజీవయ్య వాహనం పై చెప్పులతో కొట్టుకోబోయిన వైసీపీ నేతలు

సూళ్లూరుపేటఎమ్మెల్యే సంజీవయ్య నామినేషన్ వేసేందుకు ర్యాలీగా బయలుదేరిన సమయంలో ఎమ్మెల్యే నిలబడిన వాహనం పైనే వున్న ఎన్డిసిసిబి ఛైర్మెన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సూళ్లూరుపేట మండల అధ్యక్షుడు కల్తూరు శేఖర్ రెడ్డి ల మధ్య ఏర్పడిన వివాదం ఘర్షణకు దారితీసింది,ఒకానొక సమయంలో చెప్పులతో కొట్టుకునే స్థాయికి చేరింది,ఈ వివాదం అంతా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముందరే జరిగింది,సంజీవయ్య వారి ఇద్దరి మధ్య ఘర్షణ ఆపేందుకు ప్రయత్నించే క్రమంలో పక్కకు తూలి పడబోయారు,ఇంతటితో ఆగని సత్యనారాయణ రెడ్డి శేఖర్ రెడ్డి పై దూషణలకు దిగండం తో సహనం కోల్పోయిన శేఖర్ రెడ్డి తొడలు తట్టి సత్యనారాయణ రెడ్డికి సవాళ్లు విసరడం తో ఇద్దరూ కలబడేందుకు సిద్ధం అయ్యారు,ఇంతలో సూళ్లూరుపేట అవి మధుబాబు ప్రచార వాహనం పై ఎక్కి శేఖర్ రెడ్డిని కిందకు దించేయడం తో పరిస్థితి తాత్కాలికంగా సద్దుమణిగింది,ఈ సమయంలో ఎమ్మెల్యే సంజీవయ్య సత్యనారాయణ రెడ్డి గడ్డం పట్టుకుని బుజ్జగించడం శేఖర్ రెడ్డి ని వెళ్ళిపోవద్దు ప్రచార రథం పైకి రావాలని బ్రతిమిలాడడం జరిగింది." ఒక మాఫియా లాగా ప్రవర్తిస్తూ అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు గ్రావెల్,ఇసుక తరలిస్తూ,భూ కబ్జాలకు పాల్పడుతూ వైసీపీ పార్టీకి ఎమ్మెల్యే సంజీవయ్యకు తీవ్రమైన చెడ్డ పేరు తీస్తున్నారని ఇదే క్రమంలో ఇప్పుడు ప్రజల్లో బలమున్న కలుత్తూరు శేఖర్ రెడ్డిని,మరికొంత మంది నాయకులను తీవ్రంగా అవమానించారని ఇలాగే జరిగితే రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు...

# ఆస్తులు లెక్కలు....

### షర్మిల సైలెన్స్ పై అనుమానాలు

కడప, ఏప్రిల్ 25 సోదరుడు జగన్ను షర్మిల వ్యతిరేకించడానికి ప్రధాన కారణం ఆస్తి వివాదాలే. పిత్రార్జితంగా వచ్చిన ఆస్తిని తనకు పంచలేదన్న బాధ ఆమెలో ఉంది. అన్న రాజకీయ ఉన్నతి కోసం ఎంతో బాధపడ్డానని.. కానీ అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం మానేశారని జగన్ పై షర్మిల ఆగ్రహంగా ఉన్నారు. రాజకీయంగా విభేదించడానికి అదే ప్రధాన కారణం. అయితే తాజాగా తన అఫిడవిట్లో అన్న, వదినల నుంచి అప్పు తీసుకున్నానని షర్మిల కొంత మొత్తాన్ని చూపడం వ్యూహంగా తెలుస్తోంది. ఆ అప్పులనే ఆస్తులుగా పరిగణించాలని జగన్ తేల్చి చెప్పి ఉండవచ్చు. అంతటితో సంతృప్తి పడాలని చెప్పి ఉండవచ్చు. అయితే షర్మిల మాత్రం మాటల్లో చెప్పలేని బాధను వ్యక్తం చేస్తున్నారు. తన పిల్లలకు ఏమీ ఇవ్వలేకపోయాను అన్న బాధ ఆమెలో కనిపిస్తోంది. అయితే ఆమె ముందు న్యాయపోరాటం ఆప్షన్ ఉంది. పిత్రార్జితంలో వాటా కూడా పొందే ఛాన్స్ కనిపిస్తోంది. కానీ ఆమె న్యాయపోరాటానికి ముందుకు రాకపోవడం విశేషం.అయితే అన్నతో విభేదాలు తారాస్థాయికి చేరాయి. చివరకు మేనల్లుడి వివాహానికి కూడా జగన్ వెళ్లలేని పరిస్థితికి అవి చేరుకున్నాయి. అయితే షర్మిల తాజా అఫిడవిట్లో అప్పుల వివరాలు ప్రస్తావించేసరికి వారి మధ్య ఆస్తి వివాదాలు మరోసారి ప్రస్తావనకు వచ్చాయి. అయితే షర్మిల ఇంతలా బాధపడే కంటే అన్న పై న్యాయపోరాటం చేస్తే న్యాయం జరిగేది. ఎన్టీఆర్ ఎప్పుడో ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పిస్తూ చట్టం తెచ్చారు. పిత్రార్జితంగా వచ్చిన ఆస్థిలో పిల్లలతో పాటు తల్లికి వాటా ఉంటుంది. అయితే వైయస్ ఆస్తులు ఏంటన్నది తెలియడం లేదు. సీఎం కాక మునుపు ఆయన హైదరాబాదులో ఇంటిని అమ్మకానికి చూపారు. కానీ ఆయన సీఎం అయిన తర్వాత కుమారుడు జగన్ రంగంలోకి దిగారు. పెద్ద ఎత్తున ఆస్తులు సమకూర్చుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆ ఆస్తులు పిత్రార్జితం కింద రావు. ఇప్పుడు షర్మిల పడుతున్న బాధ అదే. అలా వైయస్ సంపాదించిన ఆస్తులన్నీ ఇప్పుడు జగన్ చేతిలో ఉన్నాయి. అలాగని అవన్నీ పిత్రార్జితంగా చూపుతామంటే కాదు. జగన్ తనకు తానుగా ఉదార స్వభావంతో షర్మిలకు ఇస్తే ఏ ఇబ్బంది ఉండేది కాదు. కానీ సోదరికి ఇచ్చిన అప్పులనే ఆస్తులుగా చూసుకోవాలని చెప్పినట్టు ఉన్నారు. ఒకవేళ అది అప్పులు అయి ఉంటే.. విభేదాలు తారాస్థాయికి చేరుకున్న తరుణంలో ఏనాడో షర్మిల వాటిని తీర్చి ఉండేవారు కదా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.అయితే చాలా వరకు ఆస్తులను జగన్ సైతం తన అఫిడవిట్ లో చూపలేదు. లోటస్ పాండ్ ఎవరిది? తాడేపల్లి ప్యాలెస్ ఎవరిది? యలహంక ప్యాలెస్ ఎవరిది? బెంగళూరు మంత్రి మాల్ ఎవరిది? పులివెందుల, కడప నగరాల్లో భవనాలు ఎవరివి? అన్నది పొందుపరచలేదు. కానీ అవన్నీ అక్రమ మార్గంలో సమకూర్చుకున్నవన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే షర్మిల వాటిపై న్యాయపోరాటం చేయలేరు. పిత్రార్జితంగా చూపించలేరు. తన అన్న తనంతట తానుగా పంచి ఇస్తే మాత్రమే షర్మిల తీసుకోగలరు. కానీ జగన్ ఆ పని చేయడం లేదు. అందుకే రాజకీయంగా దెబ్బతీసి తన పంతాన్ని నెగ్గించుకోవాలన్న ఆలోచనలో షర్మిల ఉన్నారు. అంతకుమించి వేరే ఆలోచన కనిపించడం లేదు.

# అవసరమైతే ఎన్డీయేకు జగన్ మద్దతు

విజయవాడ, ఏప్రిల్ 25, ఎన్నికల తర్వాత కేంద్రంలో నేషనల్ డెమొక్రటిక్ అలయెన్స్ కు బలం తగ్గితే మద్దతు ఇస్తామని నేరుగా వైసీపీ అధినేత జగన్ తెలిపారు. స్టీల్ ప్లాంట్ కార్మికులతో సమావేశమైనప్పుడు ఎన్డీఏకు మెజార్టీ రాకపోతే తాను మద్దతు ఇచ్చి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా హామీ తీసుకుంటానని అన్నారు. ఎన్డీఏకు మెజార్టీ తగ్గుతుందా లేదా .. జగన్మోహన్ రెడ్డి పార్టీకి మద్దతు ఇచ్చేంత సీట్లు వస్తాయా లేదా అన్న విషయం పక్కన పెడితే మద్దతు ఇస్తామన్న ఓ స్ట్రాటజీని మాత్రం బయట పెట్టారు. ఆయన ఆలోచనల్లో ఇండియా కూటమి లేదు. మూడో కూటమి అనే ఆలోచన లేదు. తటస్థం అన్న ఆలోచన కూడా లేదు. అవసరం అయితే ఎన్డీఏకే మద్దతు అని చెప్పారని అనుకోవచ్చు. వైసీపీ కీలక నేత, మంత్రి అంబటి రాంబబా? కూడా ఓ టీవీ చానల్ చర్చలో అదే మాట్లాడారు. అంటే వైసీపీలో ఎన్నికల తర్వాత కూడా ఎన్డీఏకే మద్దతు అన్న ఓ స్ట్రాటజిక్ నిర్ణయం అని అర్థమవుతుంది. అదే కూటమిలో తాను పోరాడుతున్న టీడీపీ, జనేసన ఉన్నప్పటికీ జగన్ మద్దతివ్వాలని ఎందుకు అనుకుంటున్నారు ?2014 నుంచి వైఎస్ఆర్‌సీపీ తన విధానాన్ని బీజేపీకి దగ్గరగానే ఉంచుకుంది. ఎప్పుడూ ఆ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించలేదు. 2014లో కూడా ఇప్పుడు కూటమి కట్టినట్లే అప్పుడు కూడా టీడీపీ, బీజేపీ, జనసేన కూడా కూటమి కట్టాయి. విజయం సాధిం?చయి. జనసేన పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేదు కానీ.. పవన్ కల్యాణ్ విస్తృతంగా ప్రచారం చేశారు. ఇప్పుడు జనేసన పార్టీ కూడా బరిలో ఉంది. వైఎస్ఆర్‌సీపీపై తీవ్రమైన విమర్శలతో విరుచుకుపడుతున్నారు. 2014లో అప్పట్లో వైసీపీ ఎలాంటి అధికారం అనుభవించలేదు. అందుకే ఆ పార్టీపై ఇప్పుడు చూపిస్తున్నంత వ్యతిరేకత చూపించలేదు. కానీ బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండటంతో .. వైఎస్ఆర్‌సీపీ కూడా బీజేపీతో సన్నిహితంగా ఉంది. కారణం ఏదైనా జగన్మోహన్ రెడ్డితో బీజేపీ పెద్దలు సన్నిహిత సంబందాలు నెరపుతున్నారన్న ఉద్దేశంతోనే టీడీపీ కూటమి నుంచి బయటకు వచ్చిందన్న విశ్లేషణలు కూడా వచ్చాయి. కానీ వైఎస్ఆర్‌సీపీ కూటమిలో చేరే రాజకీయ పరిస్థితులు లేవు. గత ఎన్నికల సమయంలో విడివి?గా పోటీ చేసిన పార్టీలు.. ఇప్పుడు కలిస పోయాయి. విడివిడిగా పోటీ చేసినప్పుడు బీజేపీ.. వైఎస్ఆర్‌సీపీకి సహకరించిందన్న అభిప్రాయాలు గట్టిగానే ఉన్నాయి. రాష్ట్రంలో ఎలాంటి రాజకీయాలు ఉన్నా కేంద్రంలో మాత్రం వైఎస్ఆర్‌సీపీ .. బీజేపీకి నేరుగా సహకరించింది. బీజేపీకి లోక్ సభలో తిరుగులేని మెజార్టీ ఉన్నా రాజ్యసభలో మాత్రం మెజార్టీ లేదు. వైఎస్ఆర్‌సీపీ సభ్యుల మద్దతుతోనే దాదాపుగా ప్రతి కీలకమన బిల్లును నెగ్గించుకున్నారు. బీజేపీ అడగాల్సిన అవసరం కూడా రాలేదు. వైఎస్ఆర్‌సీపీ మద్దతుగా ఎప్పుడూ రెడీగానే ఉంది. వివాదాస్పదమైన సీఏఏ, రైతు చట్టాలకు కూడా మద్దతు తెలిపారు. అయితే ఖచ్చితంగా వైసీపీ ఎంపీల మద్దతు అవసరం అయినప్పుడు రాష్ట్రానికి కావాల్సిన ప్రత్యేకహోదా ఇతర అంశాలపై డిమాండ్ చేయలేదన్న విమర్శలు వైఎస్ జగన్ పై ఉన్నాయి. లోక్ సభ ఎంపీల గురించే ఆయన చెబుతున్నారు కానీ రాజ్యసభ ఎంపీల లోటు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం డిమాండ్ చేయలేదని.. దానికి కారణం బీజేపీతో ఆయన విబేధించే పరిస్థితి లేకపోవడమని టీడీపీ వర్గాలు విమర్శిస్తున్నాయి. ఏపీలో ఇప్పుడు వైసీపీని ఓడించడానికి టీడీపీ, జనసేనతో బీజేపీ కలిసింది. అయినా బీజేపీపై పల్లెత్తు మాట అనడం లేదు సీఎం జగన్. పైగా ఢిల్లీలో బీజేపీకే మద్దతిస్తామన్న సంకేతాలు పంపుతున్నారు. తమ పార్టీని ఓడించడానికి కూటమిగా ఏర్పడిన పార్టీని విమర్శించకుండా తర్వాత తాను మద్దతుగా ఉంటానని చెప్పడం వైసీపీ పొలిటికల్ స్ట్రాటజీలో ఏదో లోపం ఉన్న అభిప్రాయానికి వచ్చేలా చేస్తోంది. రేపు ఢిల్లీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే అందులో టీడీపీ, జనసేన భాగంగా ఉంటాయి. ఆ సమయంలో తమకు రాజకీయంగా ఇబ్బందులు ఎదురవకుండా ఉండటానికే బీజేపీతో సాఫ్ట్ గా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ప్రతిపక్ష పార్టీల నుంచి వస్తున్నాయి. జగన్ మోహన్ రెడ్డిపై పలు రకాల కేసులు ఉన్నాయి. ఆ కేసుల భయంతోనే ఆయన ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఇలా ఉపయోగిస్తున్నారని.. విమర్శలు గుప్పిస్తున్నారు. ఏపీలో ఏ పార్టీ గెలిచినా ఎన్డీఏకే మద్దతు అనే ప్రచారం బీజేపీ .. పొత్తులు పెట్టుకోక ముందు ఉంది. అంటే వైసీపీ ఎంపీ సీట్లు గెలిచినా.. టీడీపీ ఎంపీ సీట్లు గెలిచినా బీజేపీకే మద్దతిస్తాయని అర్థం. అయితే అది బీజేపీ ఓ ఓ పార్టీ కూటమిలో చేరక ముందు. ఇప్పుడు టీడీపీ, జనసేన , బీజేపీ ఓ కూటమిగా ఏర్పడ్డాయి. మరి వైసీపీ వ్యతిరేకమవ్వాలి. కానీ కాలేమని చెబుతోంది.అంటే.. ప్రజలు కూడా అలా అయితే ఎన్డీఏ కూటమికే ఓటు వేయవచ్చు కదా అనే ఆలోచనకు వచ్చే అవకాశం ఉంది

# వైసిపికి భారీ షాక్

### వైసిపి యూత్ జనరల్ సెక్రెటరీ టిడిపిలో చేరిక
### ఫరూక్ , బైరెడ్డి సమక్షంలో టిడిపిలోకి వలసల పరంపర
### శిల్పా కుటుంబ పాలనలో అభివృద్ధికి నోచుకోని నంద్యాల
### శిల్పా కుటుంబ పాలనకు రోజుల దగ్గర పడ్డాయి
### అంటున్నా నంద్యాల ప్రజలు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రామచంద్ర రావు గారి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు రాయలసీమ రీజినల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బలిజ కాపు సేవా సమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి గారు మరియు వైసీపీ నంద్యాల టౌన్ యూత్ జనరల్ సెక్రటరీ , బలిజ కాపు సేవా సమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట నరేష్ వారితోపాటు 200 మంది ఈరోజు వైసీపీని వీడి మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు , నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి గారు , నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గార్ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందిఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ దండే దస్తగిరి గారు దాదాపు 20 సంవత్సరాల నుంచి శిల్పా కుటుంబాన్నికి విధేయుడుగా ఉంటూ వారు చేసే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం జరిగిందని అలాగే వారి కుమారుడు దండే వెంకట నరేష్ గారు కూడా వైసిపి లో యూత్ జనరల్ సెక్రటరీగా చాలా క్రియాశీలకంగా పని చేయడం జరిగిందని అయినా కూడా శిల్పా కుటుంబం వారిని విస్మరించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో అసహనానికి లోనైన వారు ఈరోజు వైసీపీని వీడి పెద్ద ఎత్తున టిడిపిలో చేరడం అనేది చాలా శుభ పరిణామం అన్నారు. శిల్పా , శిల్పా కుటుంబాన్ని నమ్ముకున్న నాయకులను కార్యకర్తలను ప్రజలను విస్మరించడమే వారు పనిగా పెట్టుకున్నారని వారికి గౌరవం ఇవ్వడం లేదన్నారు . అంతేకాకుండా వారి విధి విధానాలు నచ్చగా చాలామంది వైసిపి నాయకులు వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నారని . అలాగే జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి రావాలని చంద్రబాబు నాయుడు గారిని సీఎం గా చేసుకోవాలని ప్రజల్ని కోరారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలసివచ్చే వారందరికీ తెలుగుదేశం పార్టీ ద్వారాలు తెరిచే ఉంటాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక కొత్తగా వస్తున్న వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పారు. అలాగే 2024 మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ గారికి , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏ వి ఆర్ ప్రసాద్ , రాజారాం , ఎల్ఐసి రామయ్య , పుసులూరు పుల్లయ్య , నంద్యాల టౌన్ టిడిపి అధ్యక్షులు మునియార్ ఖలీల్ , సూలం శ్రీనివాసులు (బుజ్జి) , నూనెపల్లె విగ్నేష్ , జనసేన నాయకులు సుధాకర్ , రవి తదితరులు పాల్గొన్నారు


## ఏపీలో ముగిసిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

అమరావతి ఏపీలో సార్వత్రిక ఎన్నిక ల నామినేషన్ల ప్రక్రియ మధ్యాహ్నం 3 గంటలతో పూర్తయింది. 25 లోక్సభ స్థానాలకు 731 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం 175 అసెంబ్లీ సీట్లలో 4,210 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. శుక్ర వారం నామినేషన్ల పరిశీలన జరగనుంది. నామినేషన్ ఉపసంహరణకు ఈ నెల 29 వరకు గడువు ఉంది. మే 13న పోలింగ్ జరగనుంది.

## సార్వత్రిక ఎన్నికల ప్రచారం శంఖారావం కార్యక్రమం

పాణ్యం తీల్లూరు అర్బన్ 33 వ వార్డు పాత కల్లూరు లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో మరియు కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని ప్రజలకు వివరిస్తున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎన్విరామకృష్ణ, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్, పవన్ కుమార్,అల్లిపీర, సంపతి లక్ష్మి రెడ్డి, బిజెపి నాయకులు చెన్నయ్య,మున్న,ఖాజా మియా, దొడ్డీ పాడు బాషా,మధు, కృష్టఫర్,టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు అధీర్ చౌదరి లేఖ



కోల్‌కతా: సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఈ తరుణంలో పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్, బహరంపూర్ లోక్‌సభ అభ్యర్థి 'అధీర్ రంజన్ చౌదరి' ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు రెండు పేజీల లేఖ రాశారు.చౌదరి రాసిన లేఖలో బహరంపూర్‌లోని పోలీసు అధికారులు కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్దేశ్యపూరితంగానే వారు కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందిపెడుతున్నట్లు వెల్లడించారు. వారిపైన తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.పోలీసులు తీసుకుంటున్న చర్యలు పార్టీ కార్యకర్తలను నిరుత్సాహపరుస్తాయని అన్నారు. నా ఎన్నికల ప్రచారానికి ఆటంకం కలిగించడానికి ఇది ప్రణాళిక అని కూడా అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడటం న్యాయం కాదని పేర్కొన్నారు. తన కార్యకర్తలను మాత్రమే కాకుండా సన్నిహితులను కూడా పోలీసు అధికారులు వేధిస్తున్నారని అన్నారు.'అధీర్ రంజన్ చౌదరి' కంచుకోట అయిన బహరంపూర్ నియోజకవర్గం నుంచి మళ్ళీ బరిలోకి దిగారు. ఈయనకు ప్రత్యర్థిగా టీఎంసీ 'యూసఫ్ పఠాన్'ను ఎంపిక చేసింది. దీంతో ఇప్పటికే బహరంపూర్ నుంచి ఐదుసార్లు గెలిచిన చౌదరితో.. యూసఫ్ పఠాన్ తలపడనున్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం...

## మండల ఎంపిడిఓ.పి.వి. సుబ్బా రెడ్డి..



దొర్నిపాడు,ఏప్రిల్:25, శ్రీ ప్రస్థానం :- స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయ 11.00 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీఓ.పి.వి. సుబ్బా రెడ్డి, గురు వారం ఓ ప్రకటనలో వెల్లడించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపిపి.గోపవరం అమర్నాథ్ రెడ్డి హాజరవుతారని... కావున గత మూడు నెలల ల నుండి నేటి వరకు మండల పరిధిలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి ప్రగతి నివేదికలతో హాజరు కావాలని అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, సర్పంచ్,లు ఎంపిటిసి.లు తప్పని సరిగా హాజరు కావాలన్నారు...




శ్రీ ప్రస్థానం -25 (వెంకటగిరి తిరుపతి జిల్లా) జనసంద్రంతో నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి నామినేషన్ వైసీపీ శాసనసభ అభ్యర్థి నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి తన నివాసం నుండి 9 గంటల నుండి క్రాస్ రోడ్డు మీదగా ర్యాలీతో కాజీపేట కూడలి నుండి పోలేరమ్మ దేవస్థానానికి వెళ్లి పూజలు కార్యక్రమం నిర్వహించి11.30 నేరుగా మున్సిపల్ ఆఫీస్ వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో తిరపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు నాలుగు గడ్డివాములు దగ్ధం.

### రూ 2, లక్షల నష్టం.మంటల్లో కాలుతున్న గడ్డివాములు.

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని నక్కల దిన్నె గ్రామంలో గురువారం సంభవించిన ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో 4 గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు గ్రామానికి చెందిన నారాయణ , బాల నాగి, వెంకటస్వామి ,రమణయ్య లకు చెందిన పశు గ్రాసమును గడ్డివాములుగా తయారుచేసి గ్రామ సమీపంలో ఉంచారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముల సమీపంలో ధూమపానం సేవించి అక్కడ పడవేయడంతో మంటలు వ్యాపించి గడ్డివాములు పూర్తిగా దగ్ధం అయ్యాయన్నారు. దీంతో రైతులకు రెండు లక్షల పైగా నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు. పశుగ్రాసం నష్టపోయిన రైతులకు ప్రభుత్వము ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు. సంఘటన స్థలానికి ఆళ్లగడ్డ అగ్నిమాపక దళ సిబ్బంది చేరుకుని మంటలు పూర్తిగా ఆర్పి వేశారు.






# భారత్‌తో వాణిజ్య చర్చలు జరపాలి..

## పాక్ ప్రధాని షరీఫ్‌కు వ్యాపారవేత్తల విజ్ఞప్తి..

భారత్‌తో వాణిజ్య చర్చలు ప్రారంభించాలని పాక్ వ్యాపారవేత్తలు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కి విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా ఉన్న దేశానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పాక్ ఆర్థిక రాజధాని కరాచీలోని సింధ్ ముఖ్యమంత్రి నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని వ్యాపారులు ప్రధానికి సూచించారు. రాజకీయ సుస్థిరతతో పాటు ఎగుమతుల ద్వారా ఆర్థిక వ్యవస్థను



బలోపేతం చేసేందుకు మార్గాలను అన్వేషించేందుకు ప్రధాని వ్యాపారవర్గాలతో సమావేశం నిర్వహించినట్లు డాన్ పత్రిక పేర్కొంది.ప్రస్తుత పరిస్థితుల్లో ఇంధన ఖర్చులు, అస్థిరమైన ప్రభుత్వ విధానాలతో వ్యాపారాలు చేయడం 'దాదాపు అసాధ్యం' అని ప్రధాని వ్యాపారవేత్తలు తెలిపారు. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశంసించిన వ్యాపారవేత్తలు.. మరిన్ని చర్యలు అవసమని తెలిపారు. క్యాపిటల్ మార్కెట్ల దిగ్గజం ఆరిఫ్ హబీబ్ గ్రూప్ అధిపతి ఆరిఫ్ హబీబ్ మాట్లాడుతూ షెహబాజ్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పలు ఒప్పందాలు చేసుకున్నారని.. అవి మంచి ఫలితాలే ఇచ్చాయన్నారు. అలాగే భారత్‌తో వాణిజ్య చర్చలను ప్రారంభించాలని ఆయన ప్రధానికి సూచించారు.భారత్‌తో వాణిజ్యం ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. అదే సమయంలో పీటీఐ నేతతో కలవాలని సూచించారు. అయితే, వ్యాపారవర్గాలు సూచించిన వాటిపై ప్రధాని షరీఫ్ నేరుగా స్పందించకుండా తప్పించుకున్నారు. ఆర్థిక వృద్ధి కోసం వ్యాపార వర్గాల నుంచి వచ్చిన ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకొని.. త్వరలో దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలను ఇస్లామాబాద్‌కు ఆహ్వానిస్తానన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు చర్చలు జరుపుతామన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్ పరిస్థితి తీవ్రంగా దిగజారిందని వాపోయారు. 'గతంలో మనలో భాగమై తూర్పు పాకిస్థాన్‌గా పిలుకుచుకున్న బంగ్లాదేశ్‌ను భారమని భావించామని.. ఇప్పుడు ఏ స్థాయికి చేరిందో అందరికీ తెలుసునన్నారు. ప్రస్తుతం మన వారి వైపు చూసి సిగ్గుపడాల్సిన పరిస్థితి ఉంది' అంటూ ప్రధాని పేర్కొన్నారు.

# భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్

## -నేడు ఆయన వర్ధంతి




అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహాగణిత శాస్త్రవేత్త మన శ్రీనివాస రామానుజన్. 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఉత్తర అర్కాట్ జిల్లా ఈరోడ్‌లో ఓ నిరుపేద కుటుంబంలో పుట్టాడు. ఆయన తలిదండ్రులు కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్. పన్నెండేళ్ల వయసులోనే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ 'ఆయిలర్' సూత్రాలు, త్రికోణమితికి చెందిన అనేక సమస్యలను స్వయంగా సాధించాడు. రామానుజన్‌లోని తెలివితేటలను బయటకు తీసుకువచ్చిన గ్రంథం కార్ రాసిన 'సినాప్సిస్', అందులో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ వంటి విషయాల మీద దాదాపు 6165 సిద్ధాంతాలున్నాయి. వీటి నిరూపణలు చాలా కష్టంగా ఉండేవి. పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం ఎన్నో పుస్తకాలు రిఫర్ చేసినా అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎటువంటి పుస్తకాలను తిరగేయకుండా వాటి సాధనలను అలవోకగా కనుక్కునేవాడు. అప్పటికే అందులో చాలా సమస్యలు నిరూపించబడ్డాయన్న విషయం తెలియకపోవడంతో వాటిని తన పద్ధతితో సాధించాడు.కుంభకోణం గవర్నమెంటు కాలేజీలో చేరిన రామానుజన్ ఎఫ్.ఎ. పరీక్ష తప్పాడు. తర్వాత మద్రాస్‌లోని వచ్చయ్యప్ప కాలేజీలో చదువుకు చేరాడు.

అక్కడ గణితోపాధ్యాయునిగా ఉన్న ఎన్.రామానుజాచారి సమస్యలను కఠినంగా చెప్తుంటే, రామానుజన్ వాటిని తనదైన రీతిలో తక్కువ సోపానాలతో సాధించే వాడు. రామానుజన్ ప్రతిభను గమనించిన ప్రొఫెసర్ సింగారవేలు ముదలియార్, రామానుజన్‌తో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలను చర్చించి సాధిస్తుండేవారు. తర్వాత రామానుజం 1909లో జానకి అమ్మాళ్‌ను పెళ్లి చేసుకున్నాడు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ వంటి విషయాలపై పరిశోధనలు కొనసాగించేవాడు. 1913లో మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌కు వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డా?వాకర్ రామానుజన్ పరిశోధనలు చూసి ఆశ్చర్యపోయి, రామానుజన్ కనుగొన్న 120 పరిశోధనా సిద్ధాంతాలను ఆ కాలంలో ప్రసిద్ధుడైన కేంబ్రిడ్జి ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డి (1877-1947)కి పంపాడు. ఉన్నతస్థాయి గణితజ్ఞుడు రాయగల ఆ ఫలితాలను చూసి వెంటనే రామానుజన్‌ను జి.హెచ్.హార్డీ కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. అక్కడ రాత్రనకా, పగలనకా గణితం పైనే ఏకాగ్రత పెట్టి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టాడు రామానుజన్. ఫిబ్రవరి 28, 1918లో 'ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ' గౌరవం పొందిన రెండవ భారతీయుడిగా, 1918 అక్టోబర్‌లో 'ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి' గౌరవం పొందిన మొదటి భారతీయుడిగా చరిత్రకెక్కాడు. 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చాడు. మనదేశ ఔన్నత్యాన్ని జగతికి చాటిన రామానుజన్, అనారోగ్య కారణంగా చివరకు ఏప్రిల్ 26, 1920న అస్తమించాడు. అప్పటికి ఆయన వయసు 33. చివరిదశలో 'మ్యాజిక్ స్క్వేర్', 'ప్యూర్ మాథ్స్‌కు చెందిన నంబర్ థియరీ', 'మాక్ తీటా ఫంక్షన్స్' చాలా ప్రసిద్ధి పొందాయి. వీటి ఆధారంగా ఆధునికంగా కనుగొన్న స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని 1986-87 రామానుజన్ శతజయంతి ఉత్సవాల్లో గణిత శాస్త్రవేత్తలు ప్రకటించారు. రామానుజన్ నోటు పుస్తకాలపై, గణిత సిద్ధాంతాలపై రామానుజన్ ఇనిస్టిట్యూట్‌లో, అమెరికాలోని 'ఇలినాయిస్' యూనివర్సిటీలో నేటికీ రీసెర్చ్ జరుగుతోంది. గణితశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును 'జాతీయ గణితదినోత్సవం'గా ప్రకటించింది.

# సీఎం జగన్ నమ్మకాన్ని నిలబెట్టండి..

## వైఎస్సార్సీపీ జెండా ఎగరేయండి

## పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతి,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీని గెలిపించి.. సీఎం జగన్ కు బహుమతిగా ఇవ్వాలని అచ్చంపేట మండలం కస్తలలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు ఘనస్వాగతం పలికిన ప్రజలు.. హారతులు పట్టారు. నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. వేల్పూరులో గత ఐదేళ్లలో 25 కోట్లతో సంక్షేమం అందించామన్నారు. రూ.2.59 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జగనన్న అమ్మఒడి ద్వారా రూ.2.18 కోట్లు అందించామన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా రూ.3.85 కోట్లు అందించామన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా అత్యధికంగా రూ.8.20 కోట్లు అవ్వాతాతలకు అందించామన్నారు. చేయూత ద్వారా రూ.1.80 కోట్లు, వైఎస్ఆర్ ఆసరా ద్వారా రూ.1.10 కోట్లు అందించామన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధికి 83 లక్షలు ఖర్చు చేశామన్నారు. గ్రామంలో రూ.91 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేందుకు జలజీవన్ మిషన్ ద్వారా రూ.1.13 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. తమ ప్రభుత్వం చేసిన దాంట్లో కనీసం నాలుగో వంతు అభివృద్ధి అయినా టీడీపీ హయాంలో జరిగిందా అని ప్రశ్నించారు. 2019లో తాను వచ్చేనాటికి రోడ్లు దీనావస్థలో ఉంటే.. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో అన్ని రోడ్లు బాగు చేశామన్నారు. అమరావతి %-% బెల్లంకొండ రోడ్డు 149 కోట్లతో పూర్తి చేస్తున్నామన్నారు. కృష్ణానదిపై బ్రిడ్జి కూడా టెండర్ పూర్తైందని చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను కాబట్టే ఇప్పుడు ధైర్యంగా ఓట్లు అడుగుతున్నానన్నారు. టీడీపీ నేతలు ఏం అభివృద్ధి చేశారో చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. గ్రామస్థులు కూడా కులం, మతం, పార్టీలు చూడకుండా మంచి చేసిన వారిని గుర్తించి ఓట్లు వేయాలని సూచించారు. అప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గంలో సుమారు 83 కోట్లతో స్కూళ్లు బాగు చేశామన్నారు. 27 కోట్లతో ఆస్పత్రులు బాగు చేశామన్నారు. టీడీపీ హయాంలో ఒక్క ఆస్పత్రి బాగు చేశారా.. ఒక్క స్కూల్ బాగు చేశారా అని ప్రశ్నించారు. ప్రజలు గత ఐదేళ్లలో జరిగిన మంచిని గుర్తించి.. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా శ్రీ అనిల్ కుమార్ యాదవ్ గారిని గెలిపించాలని కోరారు. అచ్చంపేట మండలం వేల్పూరులో వైఎస్సార్సీపీలో భారీ చేరికలు జరుగుతున్నాయి. అచ్చంపేట మండలం వేల్పూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు , అనిల్ కుమార్ యాదవ్ సమక్షంలో సుమారు 30 మంది టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు , అనిల్ కుమార్ యాదవ్ స్వయంగా కండువాలు కప్పి వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో జరిగిన అభివృద్ధికి, ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి తేడా చూడాలని కోరారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అందరికీ అభివృద్ధితో పాటు సంక్షేమం అందించానన్నారు. సీఎం జగన్ పాలనలో చేసిన మంచి, జరిగిన అభివృద్ధి చూసి ఎంతోమంది పార్టీలో చేరుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్ నెస్ సెంటర్ నిర్మించామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అవినీతి లేకుండా అందించామన్నారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా క్రమం తప్పకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ గారిదేనన్నారు. బెల్లంకొండ %-% అమరావతి రోడ్డు, పెదమద్దూరు బ్రిడ్జితో పాటు ఆస్పత్రులు బాగు చేశామన్నారు. నియోజకవర్గంలో అన్ని రోడ్లు పూర్తి చేశామన్నారు. 2014లో పొత్తులు, బూటకపు హామీలతో ప్రజలను మోసంచేసిన చంద్రబాబు.. మళ్లీ అదే కుట్రమార్గంలో వస్తున్నారన్నారు. అలాంటి వారికి ఓటు వేస్తే.. పెత్తందార్ల పాలనతో పేదలు ఇబ్బందులు పడతారన్నారు. పేదల పక్షాన నిలబడి మేలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం.

## దోమల సంతానోత్పత్తిని అరికట్టండి.

## డాక్టర్లు జ్యోతి, బాబు.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు మండల పరిధిలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని జ్యోతి, నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బాబు మాట్లాడుతూ గ్రామాలలోని ప్రజలు వారి నివాసాల వద్ద మురికి కుంటలు, చెత్తా చెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మలేరియా వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. అలాగే గ్రామాలలో దోమల సంతానోత్పత్తిని అరికట్టడం వలన చిన్న పిల్లలకు, పెద్దలకు రోగాలు రాకుండా నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## బస్తిపాటి నాగరాజు గారి గెలుపు కోసం, లక్షా మెజారిటీ కోసం బహుజనులు ఏకం కావాలి.....

### బలరాం పిలుపు నిచ్చారు.

కర్నూలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు గారిని, కురువకులస్తులు, అందరు కలిసి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ నేతల మద్దతు తీసుకొని ,ఇవ్వాలని ప్రతీ ఒక్కరికీ కురువ కులస్తులు తెలిపి విజయ ఢంకా




మోగించి మన అందరి బాధ్యతగా తీసుకోవాలి. ఎందుకనగా స్వతంత్రం వచ్చిన నాటినుండి నేటి వరకు ఎంపి సీటు కురువ, కులస్తులకు కర్నూలు జిల్లాలో ఇవ్వలేదు. ఇప్పుడు అవకాశం వచ్చింది. ప్రతి ఒక్కరూ కురువకులస్తులు సైన్యంగా ప్రచారం చేసి, ఇతర కులస్తులతో ఓటు వేయించి తెలుగుదేశం కర్నూలు ఎంపి సీటు బస్తీపాటి నాగరాజు గారి గెలువు కోసం కృషి చేయాలని ఆశిస్తున్నాను. ఈ విజయం కురువ కులస్తులధి. మనకు ఎంపి ఫోన్ చేయలేదు ,అనే భావన ప్రక్కన పెట్టుకోవాలి. స్వంచందంగా ప్రతీ ఒక్కరూ గెలుపు కోసం కృషి చేయాలని ఆశిస్తున్నాను.ఈ ఎంపి సీటు గెలిస్తే మరల మనకులస్థులకుఇతర పార్టీలు సీటు ఇస్తే అవకాశం వుంటుంది. కావున తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి నాగరాజు గారిని గెలిపిస్తే మనకు, మనకులస్తులకు గౌరవం ఉంటుంది. పంచలింగాల నాగరాజు గారిని గెలిపించుకోవాలని ప్రతి ఒక్క కుల బాంధవుడికి ఉన్నది. కుల సంఘాలు నడిపేవారు, కులంపై అభిమానం ఉన్నవారు, కులం కోసం అహర్నిశలు కష్టపడే వారు పంచలింగాల నాగరాజు గారు పిలిచినా, పిలవకపోయినా, ఫోన్ చేసినా, ఫోన్ చేయకపోయినా, కచ్చితంగా పంచలింగాల నాగరాజు గారికి ఓటు వేస్తారు. ఇందులో ఎలాంటి సందేహం లేదు.రాజకీయ పార్టీల కోసం ప్రాకులాడే కొంతమంది మాత్రమే నటిస్తున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కొత్త ఆలోచనలతో మన సామాజిక వర్గం ఓట్లు పంచలింగాల నాగరాజు గారికి ఓటు వేసి , ఇతరులతో వేయించి లక్షా మెజారిటీ తో గెలిపించే విధంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉన్నది.

## నామినేషన్ దాఖలు చేసిన గౌరు చరిత రెడ్డి

అమరావతి,ఏప్రిల్25(ఆర్ఎన్ఎ): పాణ్యం నియోజకవర్గం మొత్తం పసుపుయంగా మారింది. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి నామినేషన్ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, గౌరు అభిమానులు భారీ ర్యాలీగా వచ్చి కదం తొక్కారు. తమ అభిమాన నేత చరితమ్మకు స్వాగతం పలుకుతూ.. ప్రజలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని ఆమెను ఆశీర్వదించారు. పాణ్యంలో ఇవాళ జరిగిన గౌరు చరిత రెడ్డి నామినేషన్ ర్యాలీ టీడీపీ శ్రేణుల్లో కదనోత్సాహం రగిలించింది. ఇక, గత ఐదేళ్లుగా ప్రతిపక్ష నేతగా పాణ్యం నియోజకవర్గం ప్రజల తరపున గౌరు చరిత రెడ్డి పోరాటం చేశారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామానా తిరిగిన ఆమె సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో తనను గెలిపిస్తే పాణ్యంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పి, సంక్షేమ అభివృద్ధి నెలకొల్పుతానని చరిత రెడ్డి ప్రజల్లో నమ్మకం కలిగించారు. కాగా, గౌరు చరిత రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పాణ్యం నియోజకవర్గం నలుమూల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గౌరు అభిమానులు, ప్రజలు వేలాదిగా తరలిరావడంతో పసుపుమయంగా మారింది. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు భర్త, నందికొట్కూరు టీడీపీ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, కుటుంబసభ్యులు, అభిమానులు, తోడుగా పాణ్యంలోని తన స్వగృహం నుంచి కర్నూలు జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీగా జరిగిన ఈ నామినేషన్ కార్యక్రమంలో దాదాపు 11 వేల మంది వరకు పాల్గొన్నట్లు తెలుస్తుంది.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757